**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 22 శుక్రవారం, ఏప్రిల్ 26, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8








## బీజేపీని గెలిపించండి: అమిత్‌షా

సిద్దిపేట: తెలంగాణలో కనీసం 12 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా. మరోసారి నరేంద్ర మోదీని ప్రధానిని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా 400కు పైగా స్థానాల్లో కమలాన్ని వికసింపజేయాలని కోరారు. రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కేంద్రం డిగ్రీ కాలేజీ మైదానంలో 'బీజేపీ విశాల జన సభ' లో అమిత్ షా మాట్లాడుతూ..' గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. కోర్టు వివాదంలో గెలిచి.. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి మోదీ కృషి చేశారన్నారు. కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేయాలన్న పట్టుదలతో ముందుకెళ్తున్నారని తెలిపారు.. మోదీని మూడోసారి ప్రధానిని చేస్తే అవినీతి అంతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాల్సి ఉందన్న అమిత్ షా.. మజ్లిస్‌కు భయపడటం వల్లే బీఆర్ఎస్, కాంగ్రెస్ నిర్వహించడం లేదని దుయ్యబట్టారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కచ్చితంగా నిర్వహిస్తామని చెప్పారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్ట్ పేరుతో గ్రామాలు ఖాళీ చేయించిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిదేనని విమర్శించారు రఘునందన్ రావు. కేసీఆర్ కాళ్ళు మొక్కినందుకు వెంకట్రామిరెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చాడని మండిపడ్డారు. 3 సంవత్సరం కాలంలో నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వని ఆయన.. ఇప్పుడు100 కోట్ల రూపాయల పెట్టి అభివృద్ధి చేస్తా అని చెప్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడుగులకు మడుగులు వత్తే అధికారులు లేక హరీష్ రావు సిద్దిపేట నియోజకవర్గంలో పర్యటించడం లేదని విమర్శించారు.

## రిజర్వేషన్ల రద్దే బీజేపీ ఎజెండా

### సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: రైతుల పోరాటంతో నల్ల చట్టాలను ప్రధాని మోదీ వెనక్కి తీసుకున్నారు. అనంతరం, పార్లమెంట్ సాక్షిగా రైతులకు క్షమాపణ చెప్పాల్సి వచ్చిందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అలాగే, అగ్గి పెట్టె, సబ్బు బిల్ల, అగర్ బత్తీలపై కూడా మోదీ జీఎస్టీ విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, గాంధీభవన్‌లో బీజేపీపై ఛార్జ్‌షీట్ విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ..'పదేళ్ల బీజేపీ వైఫల్యాలు, కుట్రలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మాపై ఉంది. 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోదీ పదేళ్లలో కేవలం ఏడు లక్షల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. రైతుల పోరాటంతో నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్న మోదీ.. పార్లమెంట్ సాక్షిగా రైతులకు క్షమాపణ చెప్పాల్సి వచ్చింది. బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తోంది. చేనేత నుంచి కుటీర పరిశ్రమల వరకు జీఎస్టీ పేరుతో దోపిడీకి పాల్పడుతోంది. అగ్గి పెట్టె, సబ్బు బిల్ల, అగర్ బత్తీలపై కూడా మోదీ జీఎస్టీ విధించారు. దేశ ప్రజలపై రూ.168 లక్షల కోట్ల అప్పుల భారం మోపారు. పదేళ్లలో రూ.113 లక్షల కోట్లు అప్పులు తెచ్చి భారత దేశాన్ని తాకట్టు పెట్టారు. 60 ఏళ్లు కాంగ్రెస్ కూడబెట్టిన ఆస్తులను మోదీ పదేళ్లలో కార్పొరేట్లకు కట్టబెట్టారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లపై బీజేపీ కుట్ర చేస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ ఎజెండా. ఆర్ఎస్ఎస్ విధానాన్ని బీజేపీ అమలు చేస్తోంది. రిజర్వేషన్ల రద్దు కోసమే 400 సీట్ల మెజారిటీ సాధించాలని ప్రయత్నిస్తున్నారు. 2025లోగా రిజర్వేషన్లను రద్దు చేయాలనే విధానంతో ఆర్ఎస్ఎస్ ఉంది. మొండిగా వ్యవహరించి అయినా సరే రిజర్వేషన్లు రద్దు చేయాలని మోదీ కుట్ర చేస్తున్నారు. ఇందుకు 2/3వ వంతు మెజారిటీ సాధించాలని పన్నాగాలు పన్నుతున్నారు.. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ స్పష్టంగా ప్రకటించారు. అందుకే దీన్ని అడ్డుకునేందుకు బీజేపీ కుట్ర చేస్తోంది. కాంగ్రెస్‌పై విష ప్రచారం చేసి ఎలాగైనా గెలిచి రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తున్నారు. బీజేపీకి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్లే. వర్గీకరణ కోసం కొట్లాడిన వారు కూడా ఇప్పుడు బీజేపీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో తెలియడం లేదు. రిజర్వేషన్లు వద్దు.. రిజర్వేషన్లు రద్దు అనుకుంటే మీరు బీజేపీకి మద్దతు ప్రకటించండి. తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ వైపు నిలబడొద్దు. ఈ ఎన్నికలు రిజర్వేషన్లు వర్సెస్ రిజర్వేషన్లు రద్దుగా జరగబోతున్నాయి' అని కామెంట్స్ చేశారు.



## రేపు గన్‌పార్క్ వద్ద తేల్చుకుందాం

### రేవంత్‌కు హరీష్ రావు కౌంటర్

మెదక్ : ఆగస్టు 15లోగా రుణామాఫీ పక్కా చేస్తామని, రాజీనామా లేఖతో సిద్ధంగా ఉండాలంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇ చ్చారు. రేపు(శుక్రవారం) ఉదయం 10 గంటలకు అసెం బ్లీ ముందు ఉన్న అమరవీరుల స్థూపం దగ్గరకి తన రాజీ నామా లేఖతో వస్తా..నువ్వు వస్తావా? అని మరోసారి రేవ ంత్ రెడ్డికి సవాల్ విసిరారు. మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో నిర్వహించిన ర్యాలీలో హరీష్‌రావు పాల్గొని ప్రసంగించారు. 'ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానన్నది నిజమైతే, బాండ్ పేపర్ మీద రాసిచ్చిన గ్యారెంటీలు అమలు చేసే మాట నిజమైతే.. గన్ పార్క్ వద్దకు రా. రాజీనామా లేఖలను మేధావుల చేతుల్లో పెడు దాం. ఆగస్టు 15 లోగా రుణమాఫీ, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే నా రాజీనామా లేఖను తీసుకెళ్లి స్పీకర్‌కు ఇస్తారు. ఒక వేళ అమలు చేయకపోతే నీ రాజీనామా లేఖ గవర్నర్‌కు ఇస్తారు. నువ్వు దానికి సిద్ధమా అని అడుగు తున్నా. దమ్ముంటే రా. మాట మీద నిలబడే వ్యక్తివి అయి తేరా.. నువ్వు రాకపోతే తోక ముడిచినట్టే' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మంచి చేయడమే..
## మాట తప్పకపోవడమే.. 'మన కల్చర్': సీఎం జగన్

### పులివెందుల బహిరంగ సభలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



పులివెందుల కల్చర్.. కడప కల్చర్.. రాయలసీమ కల్చర్.. అంటూ మనపై వేలెత్తి చూపించే కార్యక్రమం నిత్యం జరుగుతోంది. యస్.. మన కల్చర్ మంచి చేయ టం.. మన కల్చర్ మంచి మనసు..మన కల్చర్ మాట తప్పకపోవటం.. మన కల్చర్ బెదిరింపులకు లొంగకపోవ డం.. అని ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టంచేశారు. వైఎస్సార్ జిల్లా పులివెందుల అసెంబ్లీ స్థానానికి గురువారం వైఎస్ జగన్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పులివెందుల సీఎస్ఐ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. ఆ వివరాలివీ.. పులివెందుల అంటే నమ్మకం. పులివెందుల అంటే ధైర్యం. పులివెందుల అంటే అభివృద్ధి. పులివెందుల అంటే ఒక సక్సెస్ స్టోరీ. ఇది ఇక మీదట కూడా కొనసాగే విజయ గాథ. కరువు ప్రాంతంగా ప్రయాణాన్ని ప్రారంభించి ఎక్కడో కృష్ణానది నీళ్లు ఈరోజు మన పులివెందులలో కనిపిస్తూ అభి వృద్ధి బాటలో పరిగెత్తుతోందంటే ఈ అభివృద్ధి, ఆ మార్పు లకు మూలం నా తండ్రి, మనందరి ప్రియుతమ నాయ కుడు దివంగత వైఎస్సార్ అయితే.. ఆయన వేసిన రెండు అడుగులకు తోడు మీ జగన్ మరో రెండు అడుగులు ముందుకు వేసింది ఈ 58 నెలల కాలంలోనే అని సవినయ ంగా తెలియుజేుస్తున్నా. పులివెందులలో ఏముంది? అని ఒకప్పుడు అడిగిన పరిస్థితుల నుంచి పులివెందులులో ఏం లేదో చెప్పాలని అడిగే స్థాయికి మన పట్టణాన్ని, నియోజకవర్గాన్ని మార్చుకుంటూ అడుగులు వేశాం. రాబోయే రోజుల్లో కూడా వేస్తాం. ఒక్కటి గమనించండి. మనందరి పులివెందుల మనకే కాదు... రాష్ట్రానికి కూడా ఎంతో ఇచ్చింది. టీడీపీ మాఫి యా నాలుగు దశాబ్దాల దుర్మార్గాలను ఎదిరించి నిలబడే ధైర్యాన్ని ప్రసాదించింది. మాట ఇస్తే మడమ తిప్పడన్న నమ్మకాన్ని, మోసం చేయడన్న విశ్వాసాన్ని తెలుగు నేలపై అణుముణువునా నింపింది ఎవరంటే మీ పులివెందుల బిడ్డలే అని సగర్వంగా, సవినయంగా తెలియజేుస్తున్నా.

## మిథున్ రెడ్డి పిఠాపురం వెళ్లి పవన్ కల్యాణ్ ను ఓడిస్తాడట...
## బచ్చా! పవన్ కల్యాణ్ ను నువ్వా ఓడించేది?: చంద్రబాబు

### రైల్వేకోడూరులో కూటమి ఎన్నికల ప్రచార సభ
### హాజరైన చంద్రబాబు, పవన్ కల్యాణ్, కిరణ్ కుమార్‌రెడ్డి



అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులో నిర్వహించిన ఎన్డీయే కూటమి సభలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రసంగించారు. ముఖ్యమంత్రి జగన్ ఒక అహంకారి అని, రాష్ట్రాన్ని దోచేసిన ఆ వ్యక్తిని ఇంటికి పంపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఐదేళ్ల పాటు పరదాలు కట్టుకుని తిరిగాడని విమర్శించారు. ఇక్కడే ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి గారు కూడా ముఖ్యమంత్రిగా పనిచేశారు, నేను 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నాను... ఏనాడైనా మేం పరదాలు కట్టుకుని తిరిగామా? అని చంద్రబాబు ప్రశ్నించారు. "ఇప్పుడు పరదాలు తీసేసి వస్తున్నాడు... 24 రోజుల పాటు సిద్ధం అన్నాడు, మళ్లీ మేమంతా సిద్ధం అన్నాడు... నిన్ను ఓడించడానికి ప్రజలు కూడా సిద్ధం. ఈ రైల్వే కోడూరుకు ఒక్క మంచి పనిచేశాడా, కనీసం కడపకు ఒక్క పని చేశావా? మంచి పనులు చేసుంటే చెప్పుకో. ఇక్కడే అన్నమయ్య డ్యాం ఉంది... కొట్టుకుపోయింది. అన్నమయ్య ప్రాజెక్టు కాపాడలేని ఈ చెత్త ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతాడంట. అన్నమయ్య ప్రాజెక్టు ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు కట్టించలేని ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతా అంటే ఎవరైనా నమ్ముతారా? మూడు రాజధానుల పేరుతో ఈ రాష్ట్రాన్ని అడ్రస్ లేకుండా చేసిన వ్యక్తి జగన్. ఇతను అహంకారి మాత్రమే కాదు ఒక సైకో మనస్తత్వం ఉన్న వ్యక్తి. అందుకే నేను పిలుపునిస్తున్నా... సైకో పోవాలి కూటమి రావాలి. ప్రజల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? ఖర్చులు మాత్రం పెరిగాయి. దీనికి కారణం పాలకుడే. నేను చాలా మంది సీఎంలను చూశాను. ఇద్దరం మాజీ ముఖ్యమంత్రులం ఇక్కడే ఉన్నాం. ఇంత చెత్త ముఖ్యమంత్రిని నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. కరెంటు చార్జీలు 9 సార్లు పెంచాడు. రూ.200 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు రూ.1000 వస్తోంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి, ఆర్టీసీ చార్జీలు పెంచారు, మద్యం ధరలు పెంచారు. ఈ ప్రభుత్వంలో అమ్ముతున్న మద్యం తాగి మా ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి, కూటమి అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మద్యం ఇవ్వండి... ఈ జలగ మమ్మల్ని దోచేస్తున్నాడు... మమ్మల్ని ఆదుకోండి అని ఓ తమ్ముడు ప్లకార్డు పెట్టి చెబుతున్నాడు.



# వెంపటి లో అంతర్జాతీయ మలేరియా డే సందర్భంగా అవగాహన ర్యాలి

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డా, లింగమూర్తి సూచన

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 25 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంబటి గ్రామంలో అంతర్జాతీయ మలేరియా డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రావులపల్లి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ... మలేరియా జబ్బును హాని కలిగించే ఆడ అనాఫిస్ దోమలు మన ఇంటి పరిసరాల నీటి స్థావరాలలో పెరిగి రాత్రి పూట కుట్టడం వలన ఎక్కవగా ప్లాస్మోడియా ఫాల్సిపేరం, ప్లాస్మోడీయం వైవాక్స్ బారిన పడడం వలన చలి జ్వరం, రోజు విడిచి రోజు జ్వరం బారిన పడతారని ప్రజలు పరిసరాల్లో నీరు నిల్వలేకుండ చూసుకోవాలని, ప్రతీ వారానికి ఒకసారి పూల కుండిలలో, టైర్లలో చిన్న చిన్న పాత్రలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు. దోమ తెరలు, ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలకు జాలీలు బిగించుకోవాలని, పొడవు చేతుల చొక్కాలు ధరించాలని, తగు జాగ్రత్తలు పాటించాలని 2030వరకు భారత్ ను మలేరియా రహిత దేశం లక్యం గా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో..... ఆరోగ్య విస్తరణాధికారి సముద్రాల సూరి, సైధమ్మ, డాక్టర్ మాసియా హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న,యాదగిరి, చారి, ఏఎన్ఎంలు భారతి, రూప, స్వాతి,జయమ్మ, కమల, శైలజ , నాగమణి, నాగలక్ష్మి, ఉమ, ఆఫ్రిన్, మౌనిక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎంపీ నామా నాగేశ్వరరావు గెలవాలని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీపీ జల్లిపల్లీ



జనసముద్రం న్యూస్.ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు వచ్చే పార్లమెంటు ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని ఆంధ్ర లోని కోనసీమ వాడపల్లి.వెంకటేశ్వర స్వామీ వారీ ఆలయం నందు సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపాల్లి.శ్రీరామమూర్తి .



# ఖమ్మం లోక్ సభ అభ్యర్థి నామినేషన్ ర్యాలీ కి భారీ గా తారీలి వెళ్లిన అశ్వారావుపేట కాంగ్రెస్ శ్రేణులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనసముద్రం న్యూస్. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి గా నామినేషన్ దాఖాలు చేస్తున్న రామసహాయం రఘురామిరెడ్డి నామినేషన్ ర్యాలీ కి అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో లో భారీ సంఖ్య లో తరలి వెళ్లారు.ఈ కార్యక్రమం లో తుమ్మ రాంబాబు, సుంకేవల్లి వీరబాద్రరావు, జూపల్లి ప్రమోద్, నాంద్రు రమేష్, అల్లాడి వెంకటరామారావు, పల్లెల రామాలక్ష్మయ్య, బొడ్డు సత్యనారాయణ, మైలవరపు నాగేశ్వరావు, ఆలా సత్తిబాబు, తరుణ్, నాగ కిషోర్ కర్ణాటీ నాగేశ్వరరావు. పసుపులేటి శేఖర్. నార్లపాటి అశోక్. తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థి



ఎల్కతుర్తి ఏప్రిల్ 25 జనసముద్రం న్యూస్ హుజురాబాద్ లోని కాకతీయ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న జూపాక సుష్మ అనే విద్యార్థి బైపిసి మొదటి మరియు ద్వితీయ సంవత్సరలలో మొత్తం 94.3/100 అధిక మార్కులు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.



# రామసహాయం రఘురామి రెడ్డి గారి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఏప్రిల్ 25,ఈరోజు ఖమ్మం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా రామసహాయం రఘురామి రెడ్డి గారు నామినేషన్ వేస్తున్న కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ర్యాలీగా ఖమ్మం పట్టణంలో బయలుదేరిన రామసహాయం రఘురామి రెడ్డి గారిని కలెక్టర్ ఆఫీస్ వద్దకు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు తోడుకొని వెళ్లి నామినేషన్ వేయించడం జరిగింది..ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనధని కుమార్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల మైనార్టీ నాయకులు యండి ఫయజ్లి బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య మొదలగువారు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



ఎల్కతుర్తి: ఏప్రిల్ 25 జనసముద్రం న్యూస్ హనుమకొండ జిల్లాఎల్కతుర్తి మండల కేంద్రం కూడలి వద్ద కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వెలిశాల రాజేందర్రావు కు అధిష్టానం అభ్యర్థిగా కేటాయించడం తో సంతోష వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఆధ్వర్యంలో బాణ సంచలు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు స్థానానికి వెలిశాల రాజేందర్రావును అధిష్టానం అభ్యర్థిగా కేటాయించడం చాలా సంతోషకర వ్యక్తమని హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని ఏ విధంగా అయితే హుస్నాబాద్ ప్రజలు గుండెల్లో పెట్టుకొని గెలిపించారు అదేవిధంగా గ్రామస్థాయి కార్యకర్త నుంచి మొదలుకొని ఎమ్మెల్యే వరకు ప్రతి ఒక్కరు ఉన్న సమయాన్ని వృధా చేయకుండా కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుటకు గెలుపుకు ఒక మెట్టుగా మరియు బహుమానంగా హుస్నాబాద్ మరియు కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉండే నియోజకవర్గాల ప్రజలు అందరూ ముక్తకంఠంతో వెలిశాల రాజేందర్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.. కాంగ్రెస్ పార్టీకి రాజేందర్రావు తాతగారైన వెలిశాల కేశవరావు ఎన్నో సేవలు చేశారు వారి తర్వాత వారి తండ్రి వెలిశాల జగపతిరావు ఎన్నో సేవలు చేశారని వారి యొక్క సేవలను కొని ఆడినారు అదేవిధంగా పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో వెలిశాల రాజేందర్రావుకు ఎన్నో పరిచయాలు ఉన్నప్పటికీ కూడా కాంగ్రెస్ అధిష్టానము ఏ నిర్ణయం మైతే ఇచ్చిందో ఆ నిర్ణయాన్ని అందరము స్వీకరించి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి ఓబీసీ మండల అధ్యక్షులు గొడిశాల నరేష్ గౌడ్ ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాక రమేష్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిలుముల వినోద్ కుమార్ మాజీ సర్పంచ్ అడ్డూర్ కొమురయ్య డాక్టర్ గుండేటి లక్ష్మీనారాయణ బెజ్జంకి నరేష్ చల్లూరి వేణు ములుగురి భాస్కర్ అంబాల మల్లేష్ మాటూరి కిషన్ గొడిశాల ప్రదీప్ గౌడ్ రమేష్ చారి బొంకూరి దిలీప్ అల్లకొండ మహేష్ బాలస్వామి అంబాల వేణు చిలుముల స్వామి కొమ్మిడి రాజిరెడ్డి అంబాల జగన్ అంబాల రాజు కుర్ర ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అగ్నికి ఆహుతవుతున్న అడవులు?

## పచ్చని చెట్లు బూడిదవుతున్నాయి?

## అటవీ దహనాలతో పర్యావరణానికి పెనుముప్పు?



జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 25,(పాపన్నపేట )మెదక్ జిల్లాలో 57,300 హెక్టార్లల్లో అటవీ ప్రాంతంమెదక్ జిల్లాలో 57,300 హెక్టార్లలో అటవీ ప్రాంతం విస్తరించి ఉన్నది. అడవులను కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని పోచారం(వన్యప్రాణి సంరక్షణ విభాగం), మెదక్జిల్లా లోని పలు గ్రామలో లో ని పాపన్నపేట పెద్దశంకరంపేట, కౌడిపల్లి, తూప్రాన్ రేంజ్లను ఏర్పాటు చేసింది. కానీ, ప్రతి ఏడాది ఎండకాలం వచ్చిందంటే చాలు అడవుల్లో మంటలు ఎగిసిపడుతున్నాయి. వందలాది ఎకరాల్లో విస్తరించిన పచ్చని అడవులు అగ్నికి ఆహుతవుతున్నాయి. అడవుల్లో పశువుల కాపరులు బీడీ తాగి వేయడం, వన భోజనాలకు వెళ్లిన వారు నిప్పు చల్లార్చకపోవడం వంటి అనుకోకుండా చేసిన తప్పులకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంటలు ఎగిసిపడుతున్నాయి. అయితే, సమయానికి మంటలు ఆర్పేవారు లేకపోవడంతో అడవులు కాలి బూడిదవుతున్నాయనే ఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి. పల్లె బాటలో జంతువులు..తరచూ అడవుల్లో మంటలు ఎగిసిపడుతుండడం వల్ల చెట్లు కాలిపోయి అక్కడి జంతువులు సమీప గ్రామాల్లోకి పరుగులు తీస్తున్నాయి. మంటల వేడిమికి, అడవంతా వ్యాపించే పొగను తట్టుకోలేక కొన్ని జంతువులు, పక్షులు దూరంగా పారిపోతున్నాయి. పక్షుల గూళ్లు కాలి బూడిదవుతున్నాయి. ఇకపోతే కోతులు రోడ్లపై పరుగులు తీస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా కోతులు ఆహారం కోసం పల్లెల్లోకి వచ్చి ఇండ్లపై దండెత్తుతున్నాయి. అడవి పందులు పొలాల్లోకి వస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.బూడిదవుతున్న పచ్చని చెట్లు..అడవుల్లోని పచ్చని చెట్లు బుగ్గిపాలవుతున్నాయి. అసలే ఎండలు కొన్ని రోజులుగా విశ్వరూపం చూపిస్తుండడంతో అడవి అంతా మోడువారింది. ఇలా అడవులు కాలుతుండడంతో పచ్చని చెట్లు అగ్నికి ఆహుతవుతున్నాయి. బీడీ ఆకుల కోసం అడవులకు వచ్చేవారు అడవిలో సంచరిస్తుంటారు. ఆ సమయంలో అనుకోకుండా బీడీలు తాగేందుకు నిప్పంటించుకుని అక్కడే వేయడంతో ఆ నిప్పు రవ్వలు ఎండిన ఆకులపై పడి మంటలు రేగుతున్నాయనే ఆరోపణలూ లేకపోలేదు. అయితే అడవులు ప్రమాదవశాత్తు కాలుతున్నాయా..? ఎవరైనా అగ్గి రాజేస్తున్నారా..? అనేది అంతుచిక్కడం లేదు. ఏదేమైనా అధికారులు అప్రమత్తంగా ఉండి అడవులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.ప్రతి రేంజ్లో ఆరుగురిని నియమించాం..మెదక్ జిల్లాలోని అడవుల్లో మంటలు చెలరేగుతున్నది వాస్తవమే. ఈ అడవుల్లో ఆరు రేంజ్లు ఉన్నాయి. ప్రతి రేంజ్లో ఆరుగురు సిబ్బందిని నియమించాం. అడవుల్లో పశువులు కాసే వారు బీడీ తాగి పడేయడం, అడవికి దగ్గర వంటలు వండుకొని మంటలు చల్లార్చకపోవడం వల్ల అగ్గి రాజుకుంటోంది. ప్రతిరోజు 3, 4 చోట్ల అడవులు కాలుతున్నాయి. అడవుల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నాం.

# అన్ని పోటీ పరీక్షల ప్రత్యేకం



జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 25యూరప్ ఖండానికి మరో పేరు ఐరోపా ఖండం అని కూడా అంటారు. ఈ ఖండం యొక్క ప్రత్యేక విశిష్టతలు: ఉనికి, సరిహద్దులు ,ప్రత్యేకలు,సముద్ర మార్గాలు కనిపెట్టడం, నైసర్గిక స్వరూపాలు, శీతోష్ణస్థితి,వ్యవసాయం ,పారిశ్రామిక విప్లవం 1.ఉనికి: ఐరోపా ఖండం పూర్తిగా ఉత్తరార్థ గోళంలో ఉంది. అధిక భాగం సమశీతోష్ణ మండలంలో కలదు. ఈ ఖండం ఉత్తరార్థ గోళంలో 35 డిగ్రీల నుంచి 72 డిగ్రీల, ఉత్తర అక్షాంశాల మధ్య కలదు.2) సరిహద్దులు: యూరప్ ఖండానికి ఉత్తరాన ఆర్కిటిక్ మహా సముద్రం, దక్షిణాన మధ్యధరా,నల్ల సముద్రాలు ,తూర్పున ఆసియా ఖండం, పశ్చిమాన అట్లాంటిక్ మహాసముద్రం కలవు.యూరప్, ఉత్తర అమెరికా ఖండాలను అట్లాంటిక్ మహాసముద్రం వేరు చేస్తుంది. యూరప్, ఆఫ్రికా ఖండాలను మధ్యధరా సముద్రం వేరు చేస్తుంది. నల్ల సముద్రం, కాస్పియన్ సముద్రానికి కాకసస్ పర్వతాలు మధ్యలో ఉన్నాయి. ఈ ఖండానికి తూర్పున యూరల్, కాకసస్ పర్వతాలు కలవు. మధ్యధరా సముద్రం అనే పేరు ప్రపంచ మధ్య భాగంలో ఉంది, కాబట్టి మధ్యధరా సముద్రం అనే పేరు వచ్చింది. వాస్తవంగా ఆసియా, యూరప్ కలిసే ఉన్నాయి. కాబట్టి ఈ ప్రాంతాన్ని యురేషియా అని పిలుస్తారు.3. ప్రత్యేకతలు: నాగరికత, పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండ్లో1750, 18వ శతాబ్దంలో వచ్చింది.రోమ్ -సప్త పర్వతముల నగరం స్కాట్లాండ్ -రొట్టెల దేశం నార్వే,స్వీడన్ - అర్ధరాత్రి సూర్యుడు ఉదయించే దేశాలుస్విట్జర్లాండ్ -ఐరోపా క్రీడా మైదానం,ఫిన్లాండ్ - వేయి సరస్సుల దేశం బ్రిటన్ -రవి అస్తమించని సామ్రాజ్యం ,ఐర్లాండ్ -పచ్చల దీపం ,నార్వే, స్వీడన్, డెన్మార్కులను స్కాండినేవియా దేశాలు అంటారు. ఆఫ్రికా కొమ్ము దేశమని డెన్మార్కుని పిలుస్తారు. 4.సముద్ర మార్గాలు కనిపెట్టడం: ఫ్రెంచ్, బ్రిటిష్ వారు భూమార్గం, జలమార్గం గుండా భారతదేశానికి చేరుకున్నారు. పత్తి, పట్టు, రత్నాలు, దంత సంబంధిత వస్తువులు, సుగంధ ద్రవ్యాలు తమ దేశాలకు అక్రమంగా తరలించిపోయేవారు. అందుకు బదులుగా బంగారం, వెండి ఇచ్చేవారు.క్రీ.శ.1492లో కొలంబస్ అట్లాంటిక్ మహాసముద్రం దాటడానికి మూడు నౌకలతో భారతదేశానికి ప్రయాణమయ్యారు.కానీ అతడు చివరికి వెస్టిండీస్ దీవులను చేరుకున్నాడు .క్రీ.శ. 149 8లో భారతదేశానికి వాస్కోడి గామా సముద్ర మార్గాన్ని కనిపెట్టారు. ప్రపంచంలో చేపల ఉత్పత్తి సమశీతోష్ణ మండలంలో ఉంది. ఇక్కడ అనుకూలతలు నౌకలు, నౌకయానం, చేపలు..కవోష్ణ సమ ుద్రపు ప్రవాహాలు: ఒక చోటు నుండి మ రొక చోటికి ఖండాల వెంట ప్రవపి ాస్తాయి. వీటినే సముద్ర ప్రవాహాలు అని పిలుస్తారు. సముద్ర ప్రవాహాలు అట్లాంటిక్ మహా సముద్రంలో కనిపిస్తాయి. భూమధ్య రేఖ వద్ద ఉండే ఉష్ణోగ్రత వల్ల సంవత్సరమంతా ఈ ప్రవాహాలు పయనిస్తుంటాయి.అందుకే వీటిని కవోష్ణ ప్రవాహాలు అని పిలుస్తారు. ఈ ప్రవాహాలను అమెరికాలో గల్ఫ్ స్ట్రీమ్ "(స్ట్రీమ్ అనగా వేగంగా ప్రవహించేది)"అని, ఐరోపాలో ఉత్తర అట్లాంటిక్ డ్రిఫ్ట్ (డ్రిఫ్ట అనగా నిదానంగా ప్రవహించేది" అని అంటారు.)ద్వీపకల్పం: మూడు వైపులా నీరు ఉండి ఒకవైపు భూభాగం ఉంటే దానిని ద్వీపకల్పమంటారు.ఉదా: నార్వే, స్వీడన్, భారతదేశం.ద్వీపం: నాలుగు వైపులా నీరు ఉండి ఒకవైపు కూడా భూభాగం లేని ద్వీపం అంటారు. ఉదా: గ్రేట్ బ్రిటన్, గ్రీన్ ల్యాండ్.ప్రచురణకర్త: గాదేపాక రవీందర్, 9652700324



# దారి తప్పుతున్న కొందరి కోసం

జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 25, (పాపన్నపేట ) పద్దెని మిది సంవత్సరాలకే లైంగిక కోరికలు, ఇరువై సంవత్సరాలకే పెళ్లి ఇరువై రెండు సంవత్సరాలకి పిల్లలు పాతికేళ్ల వయసు రాగానే కుటుంబ బాధ్యతలతో సతమతం అవ్వటం ముప్పై ఏళ్ళు వయసు రాగానే కుటుంబ జీవితం మీద విరక్తి చెంది ఏం చేయాలో దిక్కు తోచని మారి కట్టుకున్న భార్యని కన్న బిడ్డల్ని పట్టించుకోవడం మానేసి ఇలా పీకల దాకా తాగి రోడ్డుమీద పడిపోతే భార్యాపిల్లల పరిస్థితి ఏంటని ఒక్కసారైనా ఆలోచించండి గర్వంగా తలెత్తుకొని బతకాలి అంటే నువ్వు నీ జీవిత శైలిని మార్చుకోవాలి నిన్నే నమ్ముకొని బ్రతుకుతున్న కుటుంబం కోసం మీ జీవితాన్ని కూడా త్యాగం చేయాలి ఇలా 30 ఏళ్లకే జీవితం మీద విరక్తి చంధి పీకలదాకా తాగేసి నువ్వు రోడ్డు పక్కన పడడమే కాకుండా నీ భార్య పిల్లలను కూడారోడ్డు పక్కన పడేస్తున్నావ్ అనే విషయాన్ని గుర్తుంచుకోండి అర్థం చేసుకొని ఆచరించు జీవితాల్లో మార్పు కోసం.... జన సముద్రం న్యూస్ మెదక్ రిపోర్టర్, వేణుగోపాల్



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:25 నేరుడుగుమ్ము మండలంలోని బుగ్గ తండా గ్రామానికి చెందిన వాంకునావత్ తవుర్య నాయక్, కుమారుడు శ్రీను- అనుష వివాహ విందు (రిసెప్షన్) కార్యక్రమంలో హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ ఈ కార్యక్రమంలో టిపిపిసి సభ్యుడు జాలె నర్సింహా రెడ్డి, ఎమ్ పి పి పార్వతి చందు నాయక్, ఏ ఎం సి మాజీ ఛైర్మన్ ముక్కమల వెంకటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అద్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎమ్ పి టి సి బిక్కు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు పాప నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేసిన బండి సంజయ్ కుమార్

కరీంనగర్(జనసముద్రం న్యూస్):కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ గురువారం రోజున ఆయన నామినేషన్ వేయడం జరిగింది ఈ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ మరియు కిషన్ రెడ్డి హాజరయ్యారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో "సీఓఈ అలుగునూర్" విద్యార్థుల ప్రభంజనం

కరీంనగర్(జనసముద్రం న్యూస్):నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం అలుగునూర్ కరీంనగర్ లోని 33 మంది విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించారు. అందులో అత్యధిక స్కోర్ తో డి. జోయెల్ అనే విద్యార్థి 93 పర్సంటేజ్ సాధించాడు. అలాగే పి.రాహుల్ 89.31, ఎమ్. శ్రీనిధి 88.99, వి.అక్షర 84.61 ఎమ్. అనిరుధ్ 82.03, కె .వినాయక్ 80.82, టి.వినయ్ కుమార్ 80.53 పర్సంటేజ్ సాధించారు. అత్యధిక పర్సంటేజ్ సాధించిన విద్యార్థులను కళాశాల ప్రధానాచార్యులు జి .దేవేందర్ మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.



## రేషన్ బియ్యం పట్టివేత ఖాళీ స్థలం లో 32 క్వింటాళ్ల బియ్యం అక్రమంగా డంపు సీజ్ చేసిన అధికారులు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:25 దేవరకొండ పట్టణ జంగాల కాలనీలోని ఖాళీ స్థలంలో అక్రమంగా డంపు చేసిన 32 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యన్ని దేవరకొండ డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ పట్టుకున్నారు.జంగాల కాలనీలోని బొంతలు కొట్టేవాళ్ళు గ్రామ గ్రామ తిరిగి బొంతలు కొడితే కొందరు బియ్యం ఇచ్చారని అధికారులతో వారు తెలిపారు. ఈ సందర్భంగా డిటిసిఎస్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఏది ఏమైనా ఈ బియ్యన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నో డబ్బులు వెచ్చించి నిరుపేదలకు ఇస్తుందని కాబట్టి ఇలా డంపు చేసి పెట్టడం చట్ట విరుద్ధమని,బొంతలు కొట్టినచో మీరు డబ్బులు మాత్రమే తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో బియ్యం తీసుకోకూడదని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. ఇట్టి 32 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేసి సేఫ్ కస్టడీ కొరకు గోదాంలో భద్రపరచడం జరిగిందని అన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రతిభ కనబర్చిన ఇద్దరు ట్విన్స్ శార్వాణి ప్రజ్ఞాని

కరీంనగర్(జనసముద్రం న్యూస్):తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కేంద్రం అలుగునూర్ కరీంనగర్ లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరము చదువుచున్న ఇద్దరు అక్క చెల్లెలు కవలలు చదువులో ప్రతిభ చూపుచున్నారు. వారు ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో అత్యధిక ప్రతిభ చూపినారు. గంప శార్వాణి ఎంపిసి లో 470 మార్కులకు గాను 465 మార్కులు మరియు గంప ప్రజ్ఞాని బిపీసీ లో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా వారిని కళాశాల ప్రధానాచార్యులు జి దేవేందర్ మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.



GAMPA SHARVANI
465/470 (I MPC)



GAMPA PRAGNANI
436/440 (I BPC)



## పలు వివాహ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:25కొండమల్లెపల్లి మండలంలోని పెండ్లి పాకల గుడి తండా గ్రామానికి చెందిన రామవత్ మధూ నాయక్ కుమారుడు మహేందర్-సంజన వివాహా విందు (రిసెప్షన్) కార్యక్రమంలో హాజరై నూతన వధూవరులకు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన. దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ ఈ కార్యక్రమంలో టిపిపిసి సభ్యుడు జాలె నర్సింహా రెడ్డి,కొండమల్లెపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,ఎం పి పి పార్వతి చందు నాయక్, ఏ ఎం సీ మాజీ ఛైర్మన్ ముక్కమల వెంకటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అద్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఎంపీటీసీ జగన్ నాయక్,బిక్కు నాయక్,మాజీ ఎంపీటీసీ లాలు నాయక్,మాజీ సర్పంచ్ నార్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గడీల వారసులు కావాలా?...గరీబోళ్ల బిడ్డ కావాలా?

కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు వందల కోట్ల ఆస్తులున్నయ్...

కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు కేసీఆర్ అనే నాణేనికి బొమ్మ, బొరుసులాంటి వాళ్లు

నేను పక్కా లోకల్... వినోద్ నాన్ లోకల్... లి

కాంగ్రెస్ అభ్యర్థి లోకలా? నాన్ లోకలా? ఆ పార్టీ కార్యకర్తలైనా చెప్పగలరా?

వందల కేసులున్న నాకు మీరే ఆస్తి

వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదిస్తరు... నన్ను గెలిపిస్తే మీ కోసం వేల కేసులు పెట్టినా భయపడను

కాంగ్రెస్ కార్యకర్తలారా... మీ అభ్యర్థి ఎవరో మీకైనా తెలుసా?

భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించండి

కరీంనగర్ ప్రజలను కోరిన బండి సంజయ్

కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులపై పంచ్ ల వర్షం కురిపించిన బండి సంజయ్

బండిని బంపర్ మెజారిటీతో గెలిపించి మోదీకి గిఫ్ట్ ఇవ్వాలని కోరిన కిషన్ రెడ్డి

రాష్ట్రమంతా ప్రచారం చేయాలని బండిని కోరిన కిషన్ రెడ్డి

బండి నామినేషన్ కు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

భారీ బైక్ ర్యాలీతో కాషాయ సంద్రమైన కరీంనగర్

మోదీ.. మోదీ..ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ మారుమోగిన నినాదాలు



జన సముద్రం న్యూస్ కరీంనగర్ ఏప్రిల్ 25: "కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు వందల కోట్ల రూపాయలు ఉన్నోళ్లు... వందల కోట్లు ఖర్చు చేయడానికి వచ్చినోళ్లు... వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదించుకుంటారు.. నాకు వాళ్లలాగా కోట్ల ఆస్తుల్లేవు.. కానీ మీ కోసం కొట్లాడి వందల కేసులున్నోడిని. వాళ్లకు ఆస్తి కోట్ల రూపాయలు... కానీ నా ఆస్తి మీరే... వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదిస్తరు.. నేను మీ కోసం కొట్లాడి వేల కేసులు పెట్టినా భయపడనోన్ని...గడీల వారసులు కావాల్నా? గరీబోళ్ల బిడ్డ బండి సంజయ్ కావాల్నా గుండెమీద చేయి వేసుకుని ఓటేయండి" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులిద్దరూ కేసీఆర్ అనే నాణేనికి బొమ్మాబొరుసు లాంటి వారని పేర్కొన్నారు. కరీంనగర్ బీజేపీ అభ్యర్థిగా ఈరోజు ఉదయం బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ రజనీకాంత్ పటేల్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తొలుత సీఎం, కిషన్ రెడ్డి కరీంనగర్ హెలిప్యాడ్ వద్దకు రాగానే బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, పార్టీ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణరెడ్డి, ప్రతాపరామ క్రిష్ణలు ఘన స్వాగతం పలికారు. అనంతరం నేరుగా జిల్లా కలెక్టరేట్ వద్దకు వచ్చిన గుజరాత్ సీఎం, కిషన్ రెడ్డిలతో కలిసి బండి సంజయ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి వెళ్లారు. అక్కడ నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ముగ్గురూ కలిసి ఒకే కాన్వాయ్ లో ఎస్సారార్ డిగ్రీ కాలేజీ వద్దకు వెళ్లారు.. అక్కడికి వచ్చి వేలాది మంది కార్యకర్తలతో ఆ ప్రాంతమంతా జనసంద్రమైంది. వారందరికీ అభివాదం చేస్తూ ముగ్గురు నేతలు ఓపెన్ టాప్ వాహనం ఎక్కారు. వారిని చూడగానే కార్యకర్తలంతా మోదీ...మోదీ...మోదీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.బీజేపీ హైకమాండ్ నాకు టిక్కెట్ ఇవ్వగానే... మీ అందరి ఆశీస్సులతో కరీంనగర్ బిడ్డగా నామినేషన్ దాఖలు చేసిన. మోదీని మళ్లీ ప్రధానిగా చేసే అవకాశం కోసం కరీంనగర్ లోని ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారు.. భారత్ ను నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు క్రుషి చేస్తున్న మోదీకి మద్దతివ్వాలని కోరుతున్నా. మీరు నన్ను గెలిపిస్తే నేను మోదీకి ఓటేస్తా... కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే రాహుల్ గాంధీకి ఓటేస్తరు.. ఎవరు కావాలో తేల్చుకోండి.నేను మీ బిడ్డను. పక్కా లోకల్. మీరు పెంచి పోషించిన బిడ్డను. మీకోసం నిరంతరం కొట్లాడుతున్న. మీ కోసం లాఠీదెబ్బలు తిన్న. వందల కేసులు పెట్టినా మీకు అండగా నిలిచిన. నిరుద్యోగుల కోసం, ఉద్యోగుల కోసం జైలుకు వెళ్లిన. 317 జీవోకు నిరసనగా ఎంపీ కార్యాలయంలో ధర్నా చేస్తే నా ఆఫీస్ బద్దలు కొట్టి కేసీఆర్ గుంజుకుపోయి జైల్లో వేసినా భయపడలే... ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం కొట్లాడింది నేను. అగ్రవర్ణాల పేదల కోసం పోరాడింది నేను.. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు నాన్ లోకల్... కేసీఆర్ అనే ముఖానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు బొమ్మ, బొరుసు లాంటి వాళు ...ఏనాడూ రైతులు, విద్యార్థులు, యువకులు, నిరుద్యోగుల, మహిళలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉండలేదు. పరామర్శించలేదు..వాళ్లకు వందల కోట్ల రూపాయలు ఉన్నోళ్లు... వందల కోట్లు ఖర్చు చేయడానికి వచ్చినోళ్లు... వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదించుకుంటారు.. నాకు వాళ్లలాగా కోట్ల ఆస్తుల్లేవు.. కానీ మీ కోసం కొట్లాడి వందల కేసులున్నోడిని. వాళ్లకు ఆస్తి కోట్ల రూపాయలు... కానీ నా ఆస్తి మీరే... వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదిస్తరు.. నేను మీ కోసం కొట్లాడి వేల కేసులు పెట్టినా భయపడనోన్ని...వాళ్ల గడీల వారసులు... నేను గరీబోళ్ల బిడ్డను.. ఎవరు కావాలో తేల్చుకోండి... నేనడుగుతున్న... బీఆర్ఎస్ అభ్యర్థి ఏనాడైనా రైతులను ఆదుకున్నడా? పంట నష్టపోతే సాయం చేయించారా? ఏ రోజైనా రైతుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన, ఉద్యోగుల కోసం సీఎంకు లేఖ రాశారా? అధికారంలో ఉంటూ సాయమందించారా?.. కరీంనగర్ స్మార్ట్ సిటీ నిధులు దారి మళ్లిస్తే.. ఆర్వోబీ నిధులు ఇవ్వకపోతే ఏనాడైనా లేఖ రాశారా?వినోద్ కుమార్ నాన్ లోకల్... మరి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు? లోకలా? నాన్ లోకలా?... చివరకు కాంగ్రెస్ క్యాడరే ఏం చెప్పాలో అర్థం కాక కన్ ఫ్యూజన్ లో ఉంది. ఎవరిని చూసి, ఏం చెప్పి ఓట్లు అడగాలో కూడా తెలియని గందరగోళంలో ఉన్నరు. వందల కోట్లు ఖర్చు పెట్టి టిక్కెట్ తెచ్చుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ఏనాడైనా పార్టీ జెండాలు పట్టుకుని మీ పక్షాన పోరాడారా? జనం కోసం ఒక్క ఉద్యమమైనా చేశారా?.బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలారా... మీరు కష్టాల్లో ఉంటే మీ అభ్యర్థులు ఎన్నడైనా అండగా నిలిచి సాయం చేశారా?... కష్టాల్లో ఉండి మీరు వస్తే నేను నాకు తోచినంత సాయం చేశానా? లేదా? ... ఆత్మపరిశీలన చేసుకోండి..ఇండియన్ పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) టీంలో బీజేపీకి మోదీ కెప్టెన్. ఆ టీంలో మేమంతా సభ్యులుగా వస్తున్నాం... మరి కాంగ్రెస్ టీంకు ఎవరు కెప్టెన్ ఎవరు? కెప్టెన్ లేకుండా బరిలో దిగుతున్న టీంను పట్టించుకునేదెవరు? ఇక్కడున్న మంత్రి ఏం మాట్లాడతారో ఎవరికీ అర్థం కాదు.. మాట్లాడితే తన్నుడు..గుద్దుడు... వెధవ అంటూ తిట్టడం తప్ప సాధించేదేమీ లేదు... ఈ దేశానికి మోదీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుకు తెచ్చుకోండి. మోదీని బలపర్చేందుకు నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చేతులెత్తిన నమస్కరిస్తున్న...జి.కిషన్ రెడ్డి చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు..బండి సంజయ్ ను భారీ మెజారిటీతో గెలిపించండి.. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను చూసిన తరువాత సంజయ్ ఇక ప్రచారం కూడా చేయాల్సిన అవసరం లేదు.. మీ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి.. రాష్ట్రమంతా తిరిగి ఎన్నికల ప్రచారం చేయాలని కోరుతున్నా...400 సీట్లతో మోదీ ప్రధాని కాబోతున్నరు. అసలు కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి? 6 గ్యారంటీలను అమలు చేశారా? ఇచ్చిన మాట తప్పిన మీకెందుకు ఓటేయాలి?కేసీఆర్.. ఏ ముఖం పెట్టుకుని ఓట్లడుగుతున్నవ్? ఏం చేసినవని ఓటేయాలి? నీ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యేలను సిగ్గులేకుండా కాంగ్రెస్ లోకి పంపి రాజకీయం చేస్తున్నవ్?కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందూ దొందే.. నాణేనికి బొమ్మ బొరుసులాంటివి. తెలంగాణలో 17కు 17 సీట్లు గెలవబోతున్నం...తెలంగాణ ప్రజల కోసం పోరాడి జైలుకు వెళ్లిన వ్యక్తి బండి సంజయ్. మీ కోసం జైలుకు వెళ్లిన నాయకుడు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల్లో ఎవరు బెటరో ఆలోచించండి. ఆ రెండు పార్టీలు ఎన్నడైనా పోరాటం చేశారా? బీఆర్ఎస్ అభ్యర్థి దోచుకోవడం తప్ప చేసిందేమిటి?బండి సంజయ్ ను భారీ మెజారిటీతో గెలిపించి మోదీకి బహుమతిగా అందించండి.


# తూకంలో దళారీ మోసం



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 25 ఏప్రిల్ కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక తదితర మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు తూకంలో దళారుల మోసాలు విపరీతంగా పెరిగి పోయాయి. దేశానికి అన్నం పెట్టే రైతులు దళారుల చేతుల్లో మోసాలకు గురువుతున్నారు. హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామంలో కంకణాల శంకర్ అనే దళారి గత నాలుగు ఏళ్లుగా రైతుల వద్ద వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ మోసగించిన వైనం బయటపడింది. ఈయన రెండు 20 కిలోల బాట్లకు రెండు కిలోల చొప్పున బాట్లను వెల్డింగ్ చేసి కనపడకుండా జాగ్రత్త పడ్డాడు. విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విధంగా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేశాడు.ఎట్టకేలకు ఓ రైతు ఈ బాట్లను గుర్తించాడు. దీంతో ఈ దళారి చేసే మోసం గ్రామంలో వ్యాపించింది.రైతులంతా ఏకమై దళారి శంకర్ ను గ్రామానికి పిలిపించి చుట్టుముట్టి నిలదీశారు. మోసం బయటపడడంతో దళారీ ముఖం వాడిపోయింది. గత నాలుగు ఏళ్లలో గ్రామంలో పసలుకు 100 ట్రాక్టర్ల చొప్పున ఈ దళారీ ప్రతి సంవత్సరం దాదాపు 900 క్వింటాళ్ల ధాన్యాన్ని



కొనుగోలు చేశాడు. ఒక బస్తాకు సంచి కిలో మట్టి కిలో ఫోను అదనంగా మోసగించిన నాలుగు కిలోలుగాను రైతులు 6 కిలోల ధాన్యాన్ని నష్టపోయారు. ఈ విధంగా దళారీ రైతుల ధాన్యంతో లక్షల రూపాయలు అక్రమంగా ఆర్జించినట్టు తేటతెల్లమైంది.ఇక చేసేదేమీ లేక దళారీ నష్టపరిహారం కట్టిస్తానని రైతులకు తెలిపి రాజీ కుదుర్చుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం.ఏది ఏమైనా గ్రామాల్లో దళారుల వ్యవస్థను రూపుమాపాలని రైతులు, ప్రజాసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు అధికారులను వేడుకుంటున్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన తీన్మార్ మల్లన్న,కాసుల ఆంజనేయులు గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ ఉమ్మడి వరంగల్,ఖమ్మం, నల్లొండ,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన సందర్భంగా ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన తీన్మార్ మల్లన్న మరియు యాదాద్రి జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ కలవడం జరిగింది.



## తుంగతుర్తి తహసిల్దార్ కార్యాలయంలో ఓటర్ స్లిప్పుల పై అవగాహన కార్యక్రమం తహసిల్దార్ రమణారెడ్డి

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 25 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి తహసిల్దార్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బూత్ స్థాయి అధికారులకు ఓటర్ స్లిప్ ల పంపిణీపై అవగాహన సదస్సు గురువారం ఏర్పాటు చేసి దానిని ఉద్దేశించి తుంగతుర్తి తహసిల్దార్ రమణారెడ్డి మాట్లాడుతూ...... ఓటర్లకు ఎలాంటి అంతరాయాలు కలగకుండా గడపగడపకు తిరిగి ఓటరు స్లిప్పులు మంచి ఈ అంశంపై అవగాహన కలిగించాలి అనంతరం బూత్ లెవెల్ అధికారులు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో....., బూత్ స్థాయి అధికారులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# డెయిరీ సైన్స్ లో వికసించిన 'సుమ'

## - జిల్లా మూడో ర్యాంకు సాధించిన విద్యార్థిని



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25

సాధారణ ఇంటర్మీడియట్ కోర్సులకు భిన్నంగా తాను ఎంతో ఇష్టపడి ఎంచుకున్న డెయిరీ సైన్స్ కోర్సు లోమహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక సేవకురాలు, జంతు ప్రేమికురాలు, నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు మహ్మద్ సుమ జిల్లా స్థాయిలో మూడవ ర్యాంకు సాధించింది. నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డెయిరీ సైన్స్ ప్రథమ సంవత్సరం పరీక్షలు రాసిన సుమ.. బుధవారం విడుదలైన ఫలితాల్లో 477/500 మార్కులు సాధించింది. ఇదిలా ఉండగా దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన గునిగంటి శివ 483, నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన వెన్నం రవళి 481 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఏ. శ్రీనివాస రెడ్డి, డెయిరీ లెక్చరర్ కొత్త సుభాష్, అధ్యాపకులు ఎం. ప్రకాష్ బాబు, బంటు కవిరాజ్, డి. యాకన్న, కె. సతీష్, ఎల్. మహేందర్, కె. రఘురాం అభినందించారు.




# మలేరియా వ్యాధి పై అవగాహన ర్యాలీ

జనసముద్రం న్యూస్: లక్షెట్టిపేట :ఏప్రిల్ 25 :ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో గురువారం గ్రామ ప్రజలకు మలేరియా వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత, దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా ప్రతి వారానికి ఒక రోజు శుక్రవారం చేపట్టవలసిన డ్రై డే ప్రాముఖ్యత గురించి,ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ లక్మణ్ స్వామి, హెల్త్ సూపర్ వైజర్ మార్త, ఫార్మాసిస్ట్ సునీత, ఎం ఎల్ హెచ్ పీ లు , హెల్త్ అసిస్టెంట్లు యం.ఏ.గఫూర్, ఇసాక్ అహ్మద్,ఏఎన్ఎం లు, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.






# అవ్వారి భవన్ నారాయణ వర్ధంతి నిర్వహించిన ఏఐటియుసి కామ్రేడ్స్

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 25, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.నర్సరావుపేట పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో అవ్వారి భవన్ నారాయణ గారి వర్ధంతిని ఏఐటియుసి కామ్రేడ్స్ ఘనంగా నిర్వహించారు . నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలు చల్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఏఐటియుసి కామ్రేడ్స్ పాల్గొన్నారు.



# అటు ప్రజా బలం - ఇటు దైవానుగ్రహం రెండు చింతమనేనికే

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 25నిన్న శ్రీకాకుళంలో పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా బి-ఫామ్ అందుకున్న దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ - నేటి ఉదయం ఆధ్యాత్మిక భావనతో పలు ఆలయాలను దర్శించారుపెదవేగి మండలంలోని రాట్నాలకుంట ఆలయంలో శ్రీ రాట్నాలమ్మ అమ్మవారిని, ద్వారకా తిరుమల దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని, హనుమాన్ జంక్షన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారితో పాటు విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న చింతమనేని ప్రభాకర్ - బి ఫామ్ నీ ఆలయంలో అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు చింతమనేనికి విజయాన్ని ఆశీర్వదిస్తూ వేద ఆశీర్వచనం అందించారుమరికాసేపట్లో టిడిపి తరపున అభ్యర్థిగా తన బి - ఫామ్ నీ దెందులూరు ఎమ్మార్వో కార్యాలయంలో ఎన్నికల అధికారికి అందచేయించి - నియోజకవర్గంలో జరిగే విస్తృత స్థాయి ఎన్నికల ప్రచారంలో చింతమనేని ప్రభాకర్ పాల్గొననున్నారు

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు

**- కానరాని బీఐఎస్ ప్రమాణాలు**

**- మున్సిపల్, గ్రామ పంచాయతీ, ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు శూన్యం**

**- వేసవి కాలం సమీపిస్తున్నందున ఇప్పటికైనా అధికారుల్లో కదిలిక వచ్చేనా?**



జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 25, (పాపన్నపేట)మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోనిపాపన్నపేట, నార్సింగి, లక్ష్మినగర్, ఏడుపాయల నీటి శుద్ధి పేరిట దోపిడీ జరుగుతోంది. విచ్చలవిడిగా వెలుస్తున్న నీటి శుద్ధి కేంద్రాలు(ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ల)పై అధికారుల నిఘా కరువైంది. దీంతో వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు సరఫరా చేసిందే శుద్ధ నీరు అన్నట్లుగా ఉంటుంది. వాటర్ ప్లాంట్ల యజమాన్యాలు బ్యూర్ ఆఫ్ ఇండియన్ స్టాండర్స్(బీఐఎస్) నిబంధనలు పాటించకుండా మినరల్‌వాటర్ పేరుతో మాయాజాలం చేస్తున్నారు. కొన్నిచోట్ల అపరిశుభ్రమైన నీరు వస్తోంది. ప్రజారోగ్యాన్ని దెబ్బతిసే నీటి వ్యాపారానికి కళ్లెం వేయాల్సిన స్థానిక సంస్థలు, ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు ఎక్కడా కానరావడం లేదు. పాపన్నపేట, నార్సింగి, లక్ష్మీ నగర్ తో పాటు అన్ని మండల కేంద్రాల్లో పుట్టగొడుగుల్లా వాటర్‌ప్లాంట్లు వెలుస్తున్నా అధికారుల కంటికి కానరావడం లేదంటే వారి పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మరో నెల తర్వాత వేసవి కాలం ఉన్నందున ప్రజలకు తాగునీటి వినియోగం ఎక్కువగా ఉండడంతో ఇప్పటి నుంచే తనిఖీలు చేపడితే ప్రజారోగ్యానికి రక్షణ కల్పించిన వారవుతారనే వాదనలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు నీళ్లు నిబంధనల ప్రకారం వాటర్ ప్లాంట్‌లలో ఎయిర్ కండిషనర్‌తో పాటు కెమికల్ ల్యాబ్ మైక్రో బయోలజీ ల్యాబ్, ఫిల్లింగ్ గది, బీఐఎస్ నిబంధనలకు అనుగుణంగా ప్లాంట్ అంతా స్టెయిన్‌లెస్ స్టీల్‌తో ఉండాలి. ఇవే కాకుండా అధికారులు ప్రతీ మూడు నెలలకోసారి ఆయా ప్లాంట్లలో నీటి నమూనాలను సేకరించి పలు రకాల పరీక్షలు నిర్వహించాలి. సంతృప్తికరంగా ఉంటేనే లైసెన్స్‌లు ఇవ్వడం కానీ, అంతకుముందు ఉంటే కొనసాగించడం వంటివి చేస్తారు. ప్లాంట్ నిర్వహణతో పాటు ప్యాకెట్లు, బాటిళ్లకు కూడా ప్రత్యేక అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కాని అధికారులు కార్యాలయాలకు సైతం ప్యూరిఫైడ్ పేరుతో నీటిని సప్లయ్ చేస్తున్న వాటిని ప్రజలకు అందుబాటులో ఉంచడమే కాకుండా అధికారులు తాగుతున్నారే తప్ప అసలు ఈ వాటర్ ప్లాంట్ ఎక్కడ ఏర్పాటు చేశారు. తమ శాఖ అనుమతులు ఇవ్వకుండానే ఏ విధంగా నీటిని సరఫరా చేస్తున్నారనే కనీస పట్టింపు లేకుండా అధికారులు తమ విధులను కొనసాగిస్తున్నారు. శుద్ధ నీటిని తయారు చేయాల్సిన పద్ధతి బోరులో నీటిని ట్యాంకులోకి పంపి క్లోరినేషన్ చేయాలి. కొంత సమయం తర్వాత శాండ్ ఫిల్టర్‌లో శుభ్రం చేయాలి. తర్వాత కార్బన్ ఫిల్టర్స్, మైక్రాన్ ఫిల్టర్స్‌లో శుభ్రం చేసి రివర్స్ అస్మొసిస్ చేయాలి. మినరల్స్‌ను జతచేసి ఓజోనైజేషన్ జరపాలి. అల్ట్రా వైయోలెట్ రేడియేషన్ ద్వారా శుద్ధిచేసి నమూనాలు తీయాలి. నమూనాలను మైక్రో బయోలజీ, కెమిస్ట్ ప్రయోగశాలలో పరీక్షించాలి. ఆ తర్వాత క్యాన్‌లలోకి,బాటిళ్లలోకి తీసుకోవాలి. ప్రమాణాలు పాటించని ప్లాంట్లపై ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్ట్రేషన్ యాక్ట్ 1954 ప్రకారం కేసులు నమోదు చేయాలి. మూడు నెలలకోసారి ప్లాంట్లను తనిఖీ చేసి గుర్తింపులేని వాటిని రద్దుచేసేలా జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు ప్రభుత్వం ఎప్పుడో బాధ్యతలు అప్పగించింది. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క ఫుడ్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు ఎక్కడా ఈ ప్రమాణాలను పరిశీలించిన దాఖలాలు లేవు. అనారోగ్యం భారిన పడుతున్న ప్రజలు రంగులేని నీరు కాస్తంత తియ్యగా ఉంటేచాలుననే ఉద్దేశ్యంతో శుద్ధనీరు తయారీ కేంద్రాన్ని నడిపేంచేస్తున్నారు. నిబంధనల మేరకు నీటిని శుభ్రం చేయకుండానే అమ్మకాలు చేస్తున్నారు. బాటిల్ నీటిని కొన్న రెండు రోజుల్లోనే అందులో చిన్నచిన్న క్రిములు తయారవుతున్నాయి. ఈ నీటిని తాగడం ద్వారా అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయని ప్రస్తుతం కొందరికి కిడ్నీ సంబంధిత వ్యాధులకు కారణం కూడా నీటి ప్లాంట్‌లు కారణమవుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. అంతేకాకుండా కలరా, టైఫాయిడ్, జాండిస్, చర్మ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. గతంలో ఇలాంటి నీటిని తాగి ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారు ఇప్పుడు సొంతగా ఇంట్లోనే వాటర్‌ప్యూరీఫైడ్‌ను పెట్టుకోవడమో లేదంటే కాచి చల్లార్చిన నీటిని తాగడమో చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారుల్లో కదిలిక వచ్చి తనిఖీలు చేపడితే ప్రజల ఆరోగ్యాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉంటాయి.

# మలేరియా అంతం మనందరి పంతం. డి ఎం అండ్ హెచ్ ఓ వెల్లడి




జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ 25 దోమలు సమాజానికి పెనుముప్పుగా పరిణ మించాయని వాటి నిర్మూలన ప్రజలు సహకారంతో సాధ్యపడుతుందని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యస్. శర్మిష్ట సూచించారు ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రాంగణంలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మున్సిపల్ సిబ్బంది తో అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ ఉద్దేశించి మాట్లాడుతూ మలేరియా జ్వరాలు ప్రపంచంలో అన్ని దేశాల్లో ప్రబలి ఉందని ముఖ్యంగా ఆసియా,ఆఫ్రిక కండాలలో ఎక్కువగా ఉంటుందని, తీవ్రమైన జ్వరము చలి వణుకు చమటలు పట్టడం మొదలుగు లక్షణాలు ఉంటే మలేరియా కావచ్చని, మలేరియా జ్వరం ఆడ అనాపిఎస్ దోమ కుట్టడం వలన ఒకరి నుండి ఒకరు సంక్రమిస్తుందని, మలేరియా జ్వరము దోమ నుండి మనిషికి సంక్రమిస్తుందని సర్ రోనాల్డ్ రాస్ అనే బ్రిటిష్ వైద్యుడు కనుగొనడం ద్వారా అనేక మలేరియా మరణాలు అరికట్టుకొ గలిగామని, ప్రస్తుతం ఏలూరు జిల్లా గత సంవత్సరం 40 కేసులు నమోదు కాగా ఈ సంవత్సరం కేవలం 13 కేసులే ఇప్పటివరకు రావడం జరిగిందని దోమల నిర్మూలనకు ప్రత్యేకమైన చర్యలు గిరిజన ప్రాంతాల్లో సంవత్సరం రెండుసార్లు మలాథియన్, ఏ సీఎం పౌడర్ తో స్ప్రేయింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భవిష్యత్తు వర్షాకాలానికి ఇప్పుడు నుండే ప్రణాళిక సిద్ధపరుస్తున్నామని, గంబుజియా చేపలు విడుదల, దోమతెరలు వాడడం ద్వారా డెంగు మలేరియాజ్వరాలు తగ్గించుకోవచ్చని సూచించారు, ప్రజలు పరిసర పరిశుభ్రత పాటించి వారానికి ఒకసారి ఫ్రైడే డ్రై డే ఆచరించాలని తద్వారా దోమలు వ్యాప్తిని అరికట్టుకోవచ్చుని సూచించారు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బి మాలతి మాట్లాడుతూ ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోఈ ఏడాది ఒక్క మలేరియా కేసు కూడా నమోదు కాలేదని, ప్రతిరోజు మురికి కాలంలో ఎబెట్ ద్రావణాన్ని పిచికారి చేస్తున్నామని సాయంత్ర సమయంలో ఫాగింగ్ ఆక్టివిటి నిర్వహిస్తున్నామని వైద్య సిబ్బంది ద్వారా ఇంటింటా ఫీవర్ సర్వే, దోమల లార్వా అరికట్టడం, ఆరోగ్య విద్య బోధించడం ద్వారా ప్రజలులో అవగాహన పెంచుతున్నామని సూచించారు అనంతరం ర్యాలీ నిర్వహిస్తూ మలేరియా అంతం మనందరి పంతం" దోమ పుట్ట రాదు దోమ కుట్టరాదు" దోమకాటు ఆరోగ్యానికి చేటు "చిన్నకాటు పెద్ద ముప్పు " ఫ్రైడే డ్రై డే మొదలగు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ఓ జ్యోతి, అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు , రవికుమార్ హెల్త్ సూపర్వైజర్ నాగమల్లేశ్వరరావు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వేణు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, రమేష్, దుర్గారావు, ఇతర అధికారులు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు వంద మంది ముస్లింలు తెలుగుదేశం విడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 25ఏలూరు, ఏప్రిల్ 25 ు ముస్లిం, మైనారిటీలకు, వెనుకబడిన వర్గాలకు అండగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందని, రానున్న ఎన్నికల్లో అందరూ జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలవాలని, మాజీ ఉప ముఖ్య మంత్రి %హా=% కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరారు. ఎమ్. ఎల్. ఏ. క్యాంప్ కార్యాలయంలో పలువురు ముస్లిం మైనార్టీ యువకులు తెలుగుదేశం పార్టీని వీడి %హా=% కాంగ్రెస్ పార్టీలో ఆళ్ల నాని సమక్షంలో చేరారు. 46 వ డివిజన్ కు చెందిన షేక్ నాగూర్ ఆధ్వర్యంలో మరియు 47వ డివిజన్ కు చెందిన జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ జలీల్ ఆధ్వర్యంలో 100 మంది ముస్లిం యువకులు టీ. డి. పి. ని వీడి వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ లో చేరారు. చేరిన వారికీ ఆళ్ల నాని పార్టీ ఖండువా కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు. ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి , రక్షణ కు పార్టీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటుందని, రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీకి అందరూ కృషి చెయ్యాలని ఆళ్ల నాని కోరారు.ఈ కార్యక్రమం లో రియాజ్, ఖాజా, అక్బర్, అమీను, సలీమ్, మొహిద్దీన్, ఇలియాస్, గంటా మహేష్, పండు మొదలగు వారు పాల్గొన్నారు.



# దోచిపెట్టిన స్థలాలను అర్హులైన స్థానికులకి అందిస్తాం : జూలకంటి బ్రహ్మారెడ్డి





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 25, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణం. పట్టణంలోని పీడబ్ల్యుడి కాలనీలో తన అనుచరులకు దోచిపెట్టిన ప్రభుత్వ స్థలాలను తిరిగి స్థానికంగా నివసించే అర్హులైన వారికి అందిస్తామని ఎన్డీయే కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం పీడబ్ల్యూడి కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలను ఉద్దేశించి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ... కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు నివసిస్తూ ఉన్నారని, వాళ్ళని కాదని ఎమ్మెల్యే సోదరులు తన అనుచర గణానికి నాలుగు సెంట్లు, ఐదు సెంట్లు స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణాలకు బదులు వ్యాపార సముదాయాలు నిర్మించారని అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పిడబ్ల్యుడి కాలనీలో ని స్థలాలపై విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కాలనీలో అంతర్గత రహదారులు డ్రైనేజీ తో పాటు మౌలిక సదుపాయాల కల్పిస్తామని అన్నారు. ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందించే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు , నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు, కొమ్ము సంతోష్ కుమార్ , లెనిన్ బాబు బొల్లెద్దుల ప్రకాష్ , బొల్లెద్దుల బాబు , గురువారెడ్డి , బొల్లెద్దుల లూకా , లాల , పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్ , సురేష్ మరియు తెలుగుదేశం , జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అభిమాన జననిరాజనాల మధ్య..... గుడివాడ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్

**-భారీ జన సందోహం నడుమ.... ప్రజానీకం,వైసీపీ శ్రేణులు...అభిమాన కెరటంలా వెంటారాగ.... గుడివాడ వీధుల్లో కోలాహలంగా సాగిన కొడాలి నాని నామినేషన్ ర్యాలీ**

**-గుడివాడ గడ్డ కొడాలి నాని అడ్డా అంటూ నినాదాలు.... వృషభరాజాల రథంపై నుండి ప్రజలకు అభివాదాలు చేసిన ఎమ్మెల్యే నాని**

**-నామినేషన్ ర్యాలీ దారి పొడవున....వివిధ రూపాల్లో ఎమ్మెల్యే నానికు నీరాజనాలు పలికిన ప్రజానీకం**

**-గుడివాడలో నెలకొన్న పండగ వాతావరణం.....జన సునామీని తలపించిన గుడివాడ వీధులు**

**-నామినేషన్ ర్యాలీ సూపర్ సక్సెస్ తో.....వైసీపీ శ్రేణుల్లో కదనోత్సాహం**



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.25. గుడివాడ వేలాదిమంది ప్రజానీకం.... పార్టీ శ్రేణుల ఉత్సాహం... జననీరాజనాల మధ్య గుడివాడ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే కొడాలి నాని గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత రాజేంద్రనగర్ లోని తన స్వగృహం వద్ద భార్య అనుపమ..... ఎమ్మెల్యే కొడాలి నానికు విజయ తిలకం దిద్ది.... మంగళ హారతులు ఇస్తూ నామినేషన్ ర్యాలీను ప్రారంభించారు. జై కొడాలి నాని..... జై జై కొడాలి నాని నినాదాల మధ్య ఎమ్మెల్యే నామినేషన్ ర్యాలీ ప్రారంభమైంది.గుడివాడ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ దాఖలు సందర్భంగా గుడివాడలో పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి నియోజకవర్గం నలుమూలల నుంచీ పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా కదిలి వచ్చారు. భారీగా వైఎస్సార్సీపీ శ్రేణులు.... ప్రజానీకం స్వచ్ఛందంగా తరలి రావడంతో గుడివాడ వీధులు జన సునామీని తలపించాయి. రాజేందర్ నగర్ లోని తన స్వగృహం నుండి బయలుదేరిన ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ ర్యాలీ ఏలూరు రోడ్డు.... నెహ్రూ చౌక్ సెంటర్.... మార్కెట్ రోడ్డు... వాసవి చౌక్... ఓల్డ్ మున్సిపల్ కార్యాలయ సెంటర్ మీదుగా సాగిన నామినేషన్ ర్యాలీను చూసిన గుడివాడ ప్రజలు విజయోత్సవాన్ని తలపించిందని చెబుతున్నారు. ర్యాలీ సందర్భంగా డిజె సౌం డ్లు, డప్పుశబ్ధాలు, బాణాసంచా మోతలతో గుడివాడ పట్టణం మోతెక్కిపోయింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోయ నృత్యాలు, శక్తి వేషాలు, గర గర నృత్యాలు,కేరళ సాంప్రదాయ వాయిద్యాలు,తీన్మార్ డప్పులు... విచిత్ర ప్రదర్శనలు ప్రజానీకాన్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ర్యాలీ ఆసాంతం ఎన్టీఆర్ ఫ్యాన్స్... కాపు యువత... వెలమయవత ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తూ సందడి చేశారు. పార్టీ నాయకులు చింతల భాస్కరరావు.. మట్టా జాన్ విక్టర్.... పేయ్యల ఆదాం... షేక్ బాజీలతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల రిటర్నరింగ్ అధికారి గుడివాడ ఆర్టీవో పద్మావతికి ఎమ్మెల్యే కొడాలి నాని నామినేష్ పత్రాలు దాఖలు చేశారు.వేల సంఖ్యలో వచ్చిన వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులకు......అశేషంగా పాల్గొని విజయవంతం చేసిన ప్రజానీకానికి ఎమ్మెల్యే కొడాలి నాని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.గత ఎన్నికల్లో వచ్చిన 20వేల...కంటే ఈసారి ఎక్కువ మెజార్టీ వస్తుందని ఎమ్మెల్యే కొడాలి నాని దీమా వ్యక్తం చేశారు.నామినేషన్ ర్యాలీలో జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక,గుడివాడ, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు, మండలాల వైసిపి అధ్యక్షులు గొర్ల శ్రీను, మట్టా జాన్ విక్టర్, పేయ్యల ఆదాం, సాయన రవి, ఎంపీపీలు గద్దె పుష్పరాణి, కొడాలి సురేష్, జడ్పిటిసిలు కందుల దుర్గా కుమారి, గొల్ల రామకృష్ణ, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, మండలి హనుమంతురావు, పాలేటి చంటి గుడివాడ నియోజకవర్గ పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు....పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు....పార్టీ అనుబంధ కమిటీల నాయకులు....ఎమ్మెల్యే కొడాలి నాని అభిమానులు.... వేలాదిగా వైఎస్ఆర్సిపి శ్రేణులు. అశేషంగా ప్రజానీకం పాల్గొన్నారు.



## నర్సరావుపేట పార్లమెంట్ టీడీపీ ఎలక్షన్ కో ఆర్డినేటర్ గా జంగా

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 25, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.నరసరావుపేట పార్లమెంట్ టీడీపీ ఎలక్షన్ కో ఆర్డినేటర్ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని నియమిస్తూ పార్టీ అధినేత చంద్రబాబు ఉత్తర్వులు జారీ చేశారు. రెండుసార్లు గురజాల ఎమ్మెల్యేగా జంగా ఎన్నికయ్యారు. వైసీపీ బీసీ విభాగం అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ గా పని చేశారు. వైసీపీతో విభేదించి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ... నరసరావుపేట పార్లమెంటు మరియు పల్నాడు లోని ఏడు అసెంబ్లీ స్థానాలు గెలిచి చంద్రబాబుకు గిఫ్టుగా ఇస్తామని జంగా చెప్పారు.

# ఆర్. పి. ఐ పార్టీ ఏలూరు అసెంబ్లీ అభ్యర్థిగా మత్తే బాబీ నామినేషన్

జనసముద్రం న్యూస్,ఏలూరు జిల్లా,ఏప్రియల్ 25 ఏలూరు అసెంబ్లీ ఆర్.పి.ఐ. అభ్యర్థిగా మత్తే బాబి నామినేషన్ సమర్పించడం జరిగిందిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నందు గత 6 సంవత్సరాలుగా బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాన్ని విడవకుండా పేద ప్రజలు దళితులు,ఆదివాసీలు,ముస్లిం, క్రైస్తవ,మైనార్టీ హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేస్తుసమసమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ మార్గంలో ప్రయాణం చేస్తున్న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాకు గత 2019 ఎన్నికలలో %వీు%గా పోటీ చేసి,ఈ ఎన్నికల్లో ఏలూరు అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ రోజు ఉదయం 11 గంటలకు ఏలూరు తహసీల్దార్ కార్యాలయం నందు అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ.ఏలూరు నియోజకవర్గం ఓటర్ లు ఈ సారి ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి అసెంబ్లీ కి పంపాలని నియోజకవర్గం సమస్యలు పై అలుపెరుగని పోరాటం చేస్తానని కోరారు.ఈ కార్యక్రమం లో పిట్టా రాహుల్, వేల్పుల సుందరం,మావూరి పరమేశ్వరరావు,మత్తే కుమార్, డోలా శాంతి, శామ్యూల్,కె నవీన్ కుమార్,పండు తదితరులు పాల్గొన్నారు.





## వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 25, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామంలో వైసీపీ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో గత మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి బ్రహ్మారెడ్డి టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ విధానాలు నచ్చక , అభివృద్ధి అనేది టీడీపీతోనే సాధ్యమని వైసీపీ కి చెందిన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్లవీడు కి చెందిన పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ : జేసీ శ్యాం ప్రసాద్

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 25, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణం. మాచర్ల నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్యాం ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో 25వ తేదీ 3 గంటలకు నామినేషన్ల ప్రక్రియ ముగిసేసరికి మొత్తం 24 మంది అభ్యర్థులు 40 నామినేషన్లు దాఖలు అయ్యాయన్నారు. అభ్యర్థుల నామినేషన్లకు సంబంధించి నేడు స్క్రూట్ని నిర్వహిస్తామన్నారు. 29వ తేదీన విత్ డ్రా ఉంటుందన్నారు. అలాగే నామినేషన్ల ప్రక్రియ ముగిసేసరికి రూ.25 లక్షల నగదును సీజ్ చేశామన్నారు. బోర్డర్ చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినందున పలు రాజకీయ పార్టీలపై కేసులు నమోదు చేశామన్నారు. వచ్చేనెల 5, 6, 7 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ నిర్వహిస్తామన్నారు. పలు శాఖ ప్రభుత్వ అధికారులు పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన నియమాలను అనుసరించి వినియోగించుకోవాలన్నారు. 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, వికలాంగులకు వచ్చే నెల 8వ తేదీన హోమ్ ఓటింగ్ ద్వారా ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. అలాగే ప్రభుత్వ అక్రిడేషన్ కలిగిన పాత్రికేయులు పోస్టల్ బ్యాలెట్ను వినియోగించుకోవచ్చన్నారు. పట్టణంలో పలు సేవా సంస్థల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ మంజునాథరెడ్డి, ఎలక్షన్ డీటీ షేక్ జానీ భాష, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.





## సింగం శ్రీనివాసరావుకు నివాళులర్పించిన బ్రహ్మారెడ్డి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 25, పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణం. మాచర్ల పట్టణంలోని ప్రముఖ వైద్యుడు సింగం శివయ్య కుమారుడు సింగం శ్రీనివాస్ రావు గురువారం గుండెపోటుతో మరణించాడు. ఆయన మరణవార్త విషయం తెలుసుకున్న మాచర్ల ఎన్డీయే కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆయన పార్ధివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బ్రహ్మారెడ్డి వెంట పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## బాలింతలు శిశువులో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. డి ఎం అండ్ హెచ్ ఓ . వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 25 గర్భిణీలు గర్భిణీలు బాలింతలు శిశువుల ఆరోగ్యముపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు డీ యం హెచ్ ఓ డా శర్మిష్ఠ తెలిపారు ఈ మేరకు గర్భిణీలు గర్భిణీలు బాలింతలు తెసుకోవాల్సిన జాగ్రతలు పటిచవలసిన ఆహార నియమాలు వైద్య పరీక్షలు తదితర అంశాలపై కిల్కారి పేరట వాయిస్ కాల్స్ అందించేందుకు ప్రభుత్వం రూపకల్పన చేసిన దానికి సంబందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భముగా మాట్లాడుతూ గర్భిణిగా వున్నా సమయములో స్థానిక ఏ యాన్ యమ దగ్గర గర్భస్థ వివరాలు నమోదు చేసుకునేటప్పుడు ఇచ్చిన మొబైల్ కు ఈ కిల్కారి వాయిస్ కాల్స్ వస్తాయని తెలిపారు గర్భిణిలో తలెత్తిన ఎన్నో సందేహాలు నివృత్తి చేసే విదంగా వాయిస్ కాల్ సందేశం ఉంటుందని చెప్పారు మహిళా గర్భం దాల్చిన నాలగవ నెల నుండి పాలిచ్చే తల్లుల వరకు బిడ్డకు ఏడాది వయసు వచ్చే వరకు 72 వాయిస్ కాల్స్ సందేశాలు వచ్చేలా కిల్కారి కార్యక్రమాన్ని డిజైన్ చేశారు అని చెప్పారు ఈ కాల్ సమయం నిమిషం 30 సెకన్స్ కావున ప్రతి గర్భిణీ పూర్తిగా వినడానికి ప్రయిత్నిచాలని సూచించారు. ఆర్ సి హెచ్ పోర్టల్ లో నమోదైన ప్రతి గర్భిణికి 01244451660 నంబర్ నుంచి వాయిస్ కాల్ వస్తుందని చెప్పారు. ఒకవేళ ఫోన్ ఎత్తడం మిస్ అయితే ఐ వి ఆర్ సిస్టం ద్వా



## మోదీ నాయకత్వంతోనే అభివృద్ధి

జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి (ఏప్రిల్ 25 ) ప్రధాని మోదీ నాయకత్వంలోనే గ్రామస్థాయి నుంచి దేశస్థాయి అభివృద్ధి జరుగుతుందనిబి జె పి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, బి జె పి రాష్ట్ర నాయకులు వి.సుధాకరశర్మలు పేర్కొన్నారు.. గురువారంమండల స్థాయి బి జె పి కార్యకర్తల సమావేశం నాగారంలో జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడారు. పార్లమెంటుఎన్నికల్లో బి జె పి కు ఓటేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిద్దామని బి జె పి శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానిమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలకు దగ్గరగా ఉంటూసమస్యలు తెలుసుకోవడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, వాటిని ఇంటింటికి వెళ్లివివరించాలన్నారు.. కార్యక్రమంలో బి జె పి నాయకులు సుదర్శన్ రెడ్డి , మాధవచారి, పాపయ్యగౌడ్, జంగయ్య యాదవ్,అందెల శ్రీరాములు యాదవ్, అనంతయ్యగౌడ్, వెంకటేష్ యాదవ్, యాదీష్, యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పరిశుభ్రత లేని 8 హెూటల్ అకస్మిక తనిఖీ చేసి జరిమానాలు విధించిన కమీషనర్

జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి (ఏప్రిల్ 25)తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అందిస్తున్న 8 హెూటల్స్ యజమనుల శ్రుబ్రత పాటించడంలేదనీ తుక్కుగూడ మునిసిపాలిటీ కమిషనర్ బి వెంకట్ రామ్ నోటీసులు జారి చేసి జరిమానాలు విధించినట్లు తేలిపారు.ఉడిపి గ్రాండ్ హెూటల్ కు 50 వెయ్యిలు,అరిటాకు హెూటల్ కు 30 వెయ్యిలు,అగ్రజ హెూటల్ కు 30 వెయ్యిలు,బబ్లూ యాదవ్ హెూటల్ కు 10 వెయ్యిలు,జె ఎస్ గ్రాండ్ హెూటల్ కు 50 వెయ్యిలు, ఎ వి ఎం హెూటల్ కు 10 వెయ్యిలు,శివ బాలాజీ హెూటల్ కు 5 వెయ్యిలు జరిమానాలు విధించడం జరిగిందని కమిషనర్ వెంకట్రామ్ తేలిపారు.ఈ సందర్బంగా కమీషనర్ మట్లాడుతు పరిశుభ్రత పటించెని హెూటల్స్ వ్యాపార లేబర్,ఆహార లైసెన్స్ లు లేనివి మాంసాహారం ఫ్రిజ్ లో నిల్వా ఉంచి విక్రించుచున్నట్లు సమాచారము అందడంతో తనిఖీలు నిర్వహించాం అన్నారు. ఆహారం విషయములో జాగ్రత పాటించాలనీ యజమనులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పర్వతాలు , వెంకటేష్ , వార్డు అధికారులుప్రవీణ్ రెడ్డి , సరిత , మనోహర్ , శ్రీహరి , యాదమ్మ , రామచంద్రయ్య , మహేష్ , ప్రవీణ్ పాల్గొన్నారు .



## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 25 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కాచినపల్లి గ్రామపంచాయతీ లో జరిగిన బిజ్జ పాపయ్య కాంతమ్మ దంపతులు కుమార్తె వసుమతి ప్రధానం వివాహ మహోత్సవా వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్షిక రాజు పస్తం రవి హాజరై వారిని అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలోని గ్రామ పెద్దలు, కొట్టెం నారాయణ గ్రామ మాజీ వార్డు నెంబర్లు ఊకె లక్ష్మి బచ్చల గురువమ్మ వాసం యాకోబు వాసం సత్యనారాయణ యుత్ యువకులు ఆరెం నాగేష్ ధారావత్ లాలు వాసం జాను మోకాల పవన్ బిజ్జ రమేష్ పండు ,తదితరులు పాల్గొన్నారు




## గ్రామాలల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి (ఏప్రిల్ 25 )మిషన్ భగీరథ కింద గ్రామాలకు రావాల్సిన రోజుకు మిలియన్ లీటర్లు(ఎంఎల్డీ) రావడంలేదని తక్కువగా వస్తున్నాయని దీంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని అందుకు ప్రత్యామ్నాయఏర్పాట్లు చేయాలని పలువురు ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్ , రాంరెడ్డిలు అధికారుల దృష్టికి తీసుకవచ్చారు.గురువారం మహేశ్వరం మండల సర్వసభ్య సమావేశం ఇన్చార్జి ఎంపీపీ సునీత అంధ్యానాయక్ అధ్యక్షతనజరిగింది.ఈసందర్భంగా ఎంపీడీవో శైలజారెడ్డి, ఇంచార్జి ఎంపీపీ సునీతా అంధ్యానాయక్ లు మాట్లాడుతూ వేసవిలోగ్రామాలల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. డీఈ జగన్మోహన్ రెడ్డిమాట్లాడుతూ ఎన్డీ తండాలో తాగునీటి సమస్యను పరిష్కరించామని ఎక్కడ ఇబ్బందులున్న తన దృష్టికి తీసుకవస్తే24గంటల్లో పరిష్కారిస్తామన్నారు. గ్రామాలల్లో కరెంటు సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఏఈ చక్రాపాణిసభ్యుల దృష్టికి తీసుకవచ్చారు. బి ఆర్ ఎస్ ఎంపీటీసీ సభ్యులు 5గురు గైర్హాజర్ అయ్యారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పాండు యాదవ్, సభ్యులు, వివిధశాఖల అధికారులు హాజరైనారు.

## ఇంటర్ ఫలితాల్లో కామేపల్లి విద్యార్థిని తేజస్విని ప్రతిభ



కామేపల్లి, జనసముద్రంఏప్రిల్ 25 : మండల కేంద్రానికి చెందిన నాగు బండి తేజస్విని ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాలలో ప్రతిభ కాన్పూర్ చింది. ఖమ్మం ప్రైవేట్ కళాశాలలో సెకండ్ ఇయర్ పూర్తి చేసి పరీక్షలు రాయగా మొత్తం 1000 మార్కులకు గాను 987 మార్పులు సాధించి రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకు సాధించినట్లు తేజస్విని తండ్రి నాగు బండి హనుమంతరావు విలేకరులకు తెలిపారు. మండలంలోని ప్రజలు అభినందించారు. తేజస్విని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు.

## ఇంటర్ మీడియాట్ లో సత్తా చాటిన పద్మశాలి బిడ్డ

## సివిల్స్ లో కూడా రాణిస్తా

## - ఉడుత నక్షత్ర



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఉడుత నక్షత్ర ఉత్తమ ప్రతిభను కనబరిచి ఎంపీసీ విభాగంలో 983 మార్కులను సాధించి సత్తా చాటింది కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రానికి చెందిన గుణశేఖర్ భార్గవి దంపతుల కుమార్తె నక్షత్ర కరీంనగర్ లోని ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల ఎంపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదివింది నక్షత్ర తల్లిదండ్రులు ఆయిల్ మిల్, లేడీస్ సంపోరియం లో వ్యాపారం చేసుకుంటూ తన కుమార్తెను చదివించడంతో నక్షత్ర ప్రణాళిక బద్ధంగా చదివి ఎంపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు గాను 983 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచింది. ఇష్టంతో కష్టపడి చదివి సివిల్స్ లో రాణించేందుకు కృషి చేస్తానని నక్షత్ర తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తానని భవిష్యత్తులో సివిల్స్ లో రాణించి పేదలకు తన వంతు సాయం చేస్తాననీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది



## ఆసరా పింఛన్ల కోసం కోటక్ మహేంద్ర బ్యాంకు ముందు పడి కాపులు కాస్తున్న వృద్ధులు వికలాంగులు

ఎల్కతుర్తి ఏప్రిల్ 25 జన సముద్రం న్యూస్హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని బస్టాండ్ దగ్గర్లో కొటాక్ మహేంద్ర బ్యాంకు ముందు ఉదయం ఏడు గంటల సమయంలో వికలాంగులు వృద్ధులు పడిగాపులు కాస్తూ ఆసరా పింఛన్ల కోసం వేచి ఉండడం జరిగినది ఏ బ్యాంకు ముందైనా ఈ సేవ కేంద్రం నుండి డబ్బులు తీసుకునే సౌకర్యం కల్పించాలని చదువురాని వృద్ధులు ఎక్కువగా ఉంటారని అందువల్ల వారికి ఓచర్ రాయడానికి ఒక వ్యక్తిని బ్యాంకు యజమాన్యం ఏర్పాటు చేయాలని కోరారు ఇప్పటివరకు అలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు దానివల్ల వికలాంగులకు వృద్ధులకు నానా అవస్థలు జరుగుతున్నది ఇప్పటికైనా స్పందించి బ్యాంకు యజమాన్యం బ్యాంకు దగ్గర్లో ఈ సేవ ఏర్పాటు చేసి డబ్బులు తీసుకునే సౌకర్యం కల్పించాలని కోరారు

## బిఆర్ఎస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలను అడుగడుగునా నిలదీయాలి**

**రైతుల తరపున పేగులు తెగేదాకా కొట్లాడే ఏకైక నాయకుడు కేసీఆర్ మాత్రమే**

**వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తెలంగాణ హక్కులను కాపాడుకోవాలి.**

**కాంగ్రెస్ పార్టీ మోసపు మాటలనూ ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ , మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ,**

**పార్లమెంట్ఎన్నికల ఇంచార్జి కటికం సత్తయ్య గౌడ్**



జన సముద్రం న్యూస్ కోదాడ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని లిబిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ , మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్,పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి కటికం సత్తయ్య గౌడ్ తెలిపారు. గురువారం చిలుకూరు మండల కేంద్రంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.....పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకత ఉంది అని అన్నారు.బిఆరెస్ పార్టీ గెలిస్తేనే ప్రజలకు ఉపయోగం. అందరం కంకణం కట్టుకుని కెసిఆర్ ని నిలబెట్టుకుందాం. బిఆరెస్ అభ్యర్థి కృష్ణారెడ్డిని గెలిపించుకుందమని వారు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లోకి వెళ్ళాలి అని అన్నారు.వాస్తవానికి పొలాలు ఎండి రైతులు ఇబ్బందులు పడుతుంటే అవి పట్టడం లేదు అని అన్నారు.ప్రజలకుచ్చిన హామీల నుంచి తప్పించుకునేందుకు ఇలాంటి వార్తల డ్రామాలు మొదలుపెట్టారు.ప్రతిపక్షంలో ఉన్నాం... కాబట్టి మనమే ధైర్యం చెప్పేందుకు ముందుకు కదిలాం అని తెలిపారు.మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలను అడుగడుగునా బిఆర్ఎస్ కార్యకర్తలు నిలదీయాలని వారన్నారు.రైతుల తరఫున పేగులు తెగేదాకా కొట్లాడే ఏకైక నాయకుడు కేసీఆర్ మాత్రమే అని అన్నారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తెలంగాణ హక్కులను కాపాడుకోవాలి అని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కస్తూరి నర్సయ్య, జెడ్పి ఆప్షన్ సభ్యులు జానిమియా, సొసైటీ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ అక్కినపల్లి జానకి రామాచారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ములుగురి నాగరాజు, కడియాల వెంకటయ్య, చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లంకొండ నాగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుర్ర అచ్చయ్య, తాళ్లూరు శ్రీనివాస్, అన్నపూర్ణ, అంబాల వెంకటయ్య, బానోతు వాసు, వేనేపల్లి ఉపేందర్, తిప్పిరిశెట్టి కిరణ్, నందలాల్, రాంబాబు, చిన్న రాములు, అనంత వెంకటయ్య, రవీంద్ర కుమార్, వీరయ్య, వెంకన్న, శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు జాన్ పాషా, అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన రఘుపతి రెడ్డి

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 25 నాంపల్లి మండలం పరిధిలోని పెద్దాపురం గ్రామంలో అనారోగ్యానికి గురై నేరల రాములు(50) మరణించడంతో స్థానిక పార్టీ సీనియర్ నాయకులు పూల వెంకటయ్య ద్వారా విషయం తెలుసుకొని తమ కుటుంబానికి 10000 రూపాయల ఆర్థికసహాయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి గారు పంపించి స్థానిక గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లె రామలింగం గారి చేతుల మీదుగా కుటుంబానికి అందజేసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పెద్దాపురం గ్రామం కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసి మృతులకు నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి పూల వెంకటయ్య పెద్దిరెడ్డి రాజు కాంగ్రెస్ నాయకులు పల్లె రామలింగయ్య, మేకల లక్ష్మీనారాయణ, కోట నరసింహ, మేకల యాదయ్య ఎదుల ప్రశాంత్, చిర్రా శేఖర్, నేరాల నరసింహ, పగిళ్ల శీను, బక్క సామేలు, ఎదుల యాదయ్య, వల్కి భూషయ్య తదితరులు పాల్గొన్నారు



# ఇంటర్ లో కోహెడ విద్యార్థుల హవా

జనసముద్రం న్యూస్, కోహెడ, ఏప్రిల్ 25 :(కోహెడ ప్రసాదరావు)ఇంటర్మీడియట్ ఫలితాల్లో సిద్దిపేట జిల్లా కోహెడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తాను చాటుకున్నారు. ద్వితీయ సంవత్సరములో 110 మంది విద్యార్థులకు గాను 93 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్సరములో 115 మందికి గాను 72 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అలాగే ఎంపీసీ విభాగంలో ఎస్ కావేరి 872 మార్కులు బి శ్రీను 862 మార్కులతో టాపర్లుగా నిలిచారు. బైపీసీ విభాగంలో జి సుష్మ 850 మార్కులు సాధించగా సిహెచ్ భార్గవి 844 మార్కులు సాధించారు అలాగే సీఈసీ విభాగంలో ఎస్ హిందూజా 815 ఏ అజయ్ 800 పార్కులు పొందగా బి ఆంజనేయులు 500 రెండు మార్కులతో ఎచ్ ఈ సి విభాగములో ముందు నిలిచారు. అలాగే మొదటి సంవత్సరం ఫలితాల్లో సైతం కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభను చాటినట్లు కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి తెలుగు అధ్యాపకులు రాజమౌళి వెల్లడించారు. అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.



## కాంగ్రెస్ పార్టీని వీడి ఎంపిపి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల కాంగ్రెస్ పార్టీకి చెందిన15 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్,మాజీ రైతు బంధు అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.చేరిన వారిలో గడ్డం సుధాకర్,కొలిచెలిమ అనిల్,మహేష్,వంగూరి సురేష్ యాదవ్,గడ్డం గోపాల్,గడ్డం సుధాకర్,గడ్డం గణేష్,బొమ్మయిపల్లి రాజు యాదవ్,చినగాల్ల మహేందర్, పంపరి మహేష్,పంపరి మహిపాల్, దేవరకొండ పరమేష్, పంపరి ఉపేందర్,యాదగిరి,తదితరులు ఉన్నారు.అనంతరం బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భువనగిరిలో జరిగే కేసిఆర్ భారీ రోడ్ షో కి బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఆమిదాల శ్రీధర్ గౌడ్ నాయకులు తంతరపల్లి భాస్కర్ గౌడ్,కొలిచెలిమ ఐలయ్య,కడారి వెంకటేష్ గొట్టిముక్కల నరేందర్



రెడ్డి,కోరిమీల్ల రామచంద్రరెడ్డి,నెమరగోముల వెంకటేష్,గొట్టిముక్కల సురేందర్ రెడ్డి,కొలిచేలిమ వెంకటేష్,వంగూరి శ్రీశైలం,చంద్రగాని శ్రీధర్,పొగాకు సత్తయ్య,సిస పాండు,రవి,ఆమిదాల గణేష్, ప్రవీణ్,శివ,బాలకృష్ణ,భరత్,నామాల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## 7, 30, 31 వ వార్డులలో జరిగిన జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇంటింటికి ప్రచారం

**పాల్గొన్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు**





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 25, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణం.మాచర్ల పట్టణంలోని 7వ వార్డు మరియు 30,31 వ వార్డులలో గురువారం జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వార్డులలోని ప్రజలకు టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి బ్రహ్మారెడ్డి తో పాటు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, యెనుముల కేశవ రెడ్డి, మాచర్ల పట్టణ బీజేపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్ ,బీజేపి అసెంబ్లీ కోఆర్డినేటర్ ఏచూరి సురేష్ ,జనసేన నాయకులు లాలా, కృష్ణ, యూనిట్ ఇంచార్జ్ కొమ్ము సంతోష్ కుమార్,70వ బూత్ ఇంచార్జ్ బుల్లెద్దుల లూక రాజు,71వ బూత్ ఇంచార్జ్ అడవి రాముడు, మాజీ కౌన్సిలర్ లెనిన్ బాబు, బుల్లెద్దుల ప్రకాష్ మరియు యూనిట్ ఇంచార్జ్ బుల్లెద్దుల బాబు,67వ బూత్ ఇంచార్జ్ మాచర్ల బాబు,68వ బూత్ ఇంచార్జ్ కంభంపాటి బాబు,టీడీపీ సీనియర్ నాయకులు నల్లబోయిన బాల సౌరి, మాజీ కౌన్సిలర్ దేవళ్ళ నరసింహులు, మాచర్ల దాసు మరియు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.